## క్లుప్తంగా

### చక్రస్నానంతో ముగిసిన ఉత్సవాలు

**మదనపల్లె సిటీ:** స్థానిక సొసైటీ కాలనీలోని రామాలయంలో నవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం చక్రస్నానం నిర్వహించారు. ఉదయం ఆలయంలో హోమాలు నిర్వహించారు. ధ్వజావరోహనంతో ఉత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణారావు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్‌కు మరో రెండు సర్వీసులు

**మదనపల్లె సిటీ:** మదనపల్లె–హైదరబాద్‌కు మరో రెండు సర్వీసులు త్వరలో ప్రారంభించనున్నట్లు ఆర్టీసీ–1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. ఇప్పటికే మూడు సర్వీసులు హైదరాబాద్‌కు నడుస్తున్నాయన్నారు. ప్రయాణికులు సౌకర్యం కోసం రెండు బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు.

### వృద్ధులకు బెడ్‌షీట్లు పంపిణీ

**మదనపల్లె సిటీ:** స్థానిక అమ్మచెరువుమిట్టవద్ద నున్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో శనివారం మాన్‌కైండ్ ఫార్మా రీజనల్ మేనేజర్ రమేష్‌బాబు వృద్ధులకు దిండ్లు, బెడ్‌షీట్లు ఉచితంగా అందజేశారు. ఆశ్రమంలో చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపల్ లీనాకుమారి పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**మదనపల్లె:** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం మదనపల్లి మండల సరిహద్దు లో జరిగింది. మదనపల్లె పట్టణం రామారావు కాలనీకి చెందిన అబ్దుల్ ఖదీర్ (35) వ్యక్తిగత పనులపై ద్విచక్ర వాహనంలో కర్ణాటక రాష్ట్రం రాయలపాడుకు వెళ్ళాడు. తిరిగి ఇంటికి వస్తుండగా, మండల సరిహద్దులో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు బాధితున్ని 108 వాహనంలో మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

### బియ్యం పంపిణీ చేయలేదని ఫిర్యాదు

**తంబళ్లపల్లె:** మండల కేంద్రంలోని రేషన్‌షాపు నెం 37లో కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయలేదని కార్డు దారులు శనివారం తహసీల్దార్ బ్రహ్మయ్యకు ఫిర్యాదు చేశారు. సుమారు 384 కార్డులు ఉండగా ఎండీయూ నిర్లక్ష్యంతో బియ్యం పంపిణీ చేయలేదు. బియ్యంలేక అవస్థలు పడుతున్నామని కొందరు ఆవేదన వ్యక్తం చేయగా తహసీల్దార్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

### సబ్ కలెక్టరేట్ డీఏఓగా శ్రీనివాసులు



**మదనపల్లె :** సబ్ కలెక్టరేట్ డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్(డీఏఓ)గా శ్రీనివాసులు శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో డీఏఓగా పనిచేస్తున్న రఫీక్‌అహ్మద్ పదవీవిరమణ పొందడంతో కొన్నాళ్లుగా డీఏఓ నియామకం జరగలేదు. ఈ క్రమంలో అనంతపురం జిల్లా నుంచి ఎన్నికల బదిలీల్లో పెద్దతిప్పసముద్రం తహసీల్దార్‌గా బదిలీపై వచ్చిన శ్రీనివాసులును మదనపల్లె సబ్ కలెక్టరేట్ డీఏఓగా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ అభిషిక్త్‌కిషోర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన సబ్‌కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు.

### రాయల్ క్రాఫ్ట్ బజార్ ప్రారంభం

**మదనపల్లె :** పట్టణంలోని పుంగనూరు రోడ్డు మిషన్ కాంపౌండ్‌లో రాయల్ క్రాఫ్ట్ బజార్ చేనేత హస్తకళ ప్రదర్శన, అమ్మకం ఎగ్జిబిషన్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు వెంకటేశ్వరరెడ్డి, మేనేజర్ ధనరాజ్‌లు తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ, మదనపల్లె ప్రజల అభిరుచులకు తగిన విధంగా.. రాయల్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్, సేల్‌లో... కలంకారి శారీస్, వరంగల్ టవల్స్, కొండపల్లి బొమ్మలు, బెంగాల్‌శారీస్, హైదరాబాద్ పెరల్స్, శారీస్, సహరన్‌పూర్ ఉడ్, లాకర్‌వేర్స్, బొంబాయి ఫ్యాన్సీ, జ్యువెలరీ వస్తువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు ఎగ్జిబిషన్‌ను సందర్శించి చేనేత హస్తకళ ప్రదర్శనను ఆదరించాల్సిందిగా కోరారు.

### ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ విద్యాబోధన

**కలికిరి:** ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ విద్యాబోధన అందిస్తున్నట్లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎంవీ విజయ్‌కుమార్ అన్నారు. కళాశాలకు చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ గ్రూపు విద్యార్థిని రెడ్డి హైమావతి ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో 473 మార్కులు సాధించి అన్నమయ్య జిల్లా టాపర్‌గా నిలవడంతో శనివారం సమావేశం నిర్వహించి అభినందించారు. అలాగే ఇంటర్ రెండవ సంవత్సరం బైపీసీ విద్యార్థి మౌనిక 945 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండి

**వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి**



నిమ్మనపల్లె : దివిటివారిపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నిసార్ అహ్మద్



కలికిరి : ఎన్నికల కరపత్రం మహిళకు అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల



కలకడలో ప్రచారం చేస్తున్న డాక్టర్ ఇక్బాల్‌అహమ్మద్‌ఖాన్

**నిమ్మనపల్లె :** రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆదరించి , రానున్న ఎన్నికల్లోనూ సీఎం జగనన్ననే మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని వైఎస్సార్ సీపీ మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీ దివిటి వారి పల్లె, గార బురుజు మాదిగ పల్లె, ఎర్రాతివారిపల్లె, సోమానుపల్లె కాలనీ, తదితర గ్రామాల్లో పర్యటించిన నేతలకు నాయకులు నరేందర్ రెడ్డి, సదాశివరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. స్థానికుల విన్నపం మేరకు ఎన్నికల్లో గెలిచిన వెంటనే దివిటీవారిపల్లెకు రోజుకు మూడుసార్లు ఆర్టీసీ బస్సు సరీ్వస్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని, రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలు, అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇదే అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే, మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో అందరు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నిసార్ అహ్మద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు,సర్పంచ్ రెడ్డమ్మ, వైస్ ఎంపీపీ జయప్రకాశ్ రెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మి, నాయకులు రెడ్డి శేఖర్ రెడ్డి, కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రఘునాథరెడ్డి, వైద్యులు అనిల్,సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి ఆదరించండి**

**రామసముద్రం** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ తెలిపారు. శనివారం ఆయన రామసముద్రం మండలంలోని పెద్దకురప్పల్లె , చెంబకూరు పంచాయతీ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి , సర్పంచ్ రెడ్డెప్పనాయుడు, ఎంపీటీసీ రెడ్డెప్ప, ఉప సర్పంచ్ దొరబాబు, నాయకులు నంద, విజయ, సర్దార్, హరి, ప్రకాష్, నాగరాజస్వామి, హైదర్‌వల్లి, సదుం రవీంద్రనాథ్, జింజల శ్రీనివాసులు, ఆర్‌బికె కృష్ణమూర్తి, విజయరాజు, రాజన్న, శివ, సచివాలయం కన్వీనర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటా ఎన్నికల ప్రచారం**

**కలికిరి:** వైఎస్సార్‌సీపీతోనే ప్రతి ఇంటా సంక్షేమం సాధ్యమవుతుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కలికిరి గ్రామ పంచాయతీ పరిధిలోని పాట్టేకులవారి, అండేకురవపల్లి, హరిజనవాడ, కాలేజీ రోడ్డు ప్రాంతాల్లో గ్రామాల్లో శనివారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కరికి జరిగిన మేలును బేరీజు వేసుకుని సార్వత్రిక ఎన్నికలలో తిరిగి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. వలంటీరు, సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చి సీఎం జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుంటే రాష్ట్ర సుభిక్షం ఉంటుందన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించిన ముఖ్యమంత్రిని నేరుగా ఎదుర్కోలేకనే చంద్రబాబు కుట్రలు పన్ని జనసేన, బీజేపీతో కలిసి ప్రజలను మోసం చేయడానికి మరోసారి ప్రజల ముందుకు వస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, ఎంపీపీ నూర్జహాన్, సీనియర్ నాయకులు క్రిష్ణారెడ్డి, ఆఘామొహిద్దీన్, మధుసూదన్‌రెడ్డి, రత్నశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, తిప్పారెడ్డి, శివారెడ్డి, శివాజీ, అల్లాబక్షు, శ్రీనివాసులురెడ్డి, బాబురెడ్డి, మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్సార్‌సీపీని గెలిపించండి**

**గుర్రంకొండ :** అన్ని వేళలా కార్యకర్తలకు అండగా నిలిచే వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలని రాష్ట్ర ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి అన్నారు. శనివారం గుర్రంకొండలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ ప్రదాత జగనన్నను మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే రామచంద్రారెడ్డిలకు ఓట్లు వేసి మూడోసారి గెలిపించాలన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపే నాయకులను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సమ్రీన్ ముక్తియార్, ఉపసర్పంచ్ కొండేటి సుమలత, మండలప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, తరిగొండ ప్రకాష్‌రెడ్డి, శ్రీరెడ్డెమ్మకొండ ఆలయపాలకమండలి సభ్యులు వెంకటేష్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ గణేష్, మండల ఆర్బీకే డైరెక్టర్ సిమెంట్ మురాషా, హౌస్‌ఫెడ్ కార్యదర్శి గయాజ్ అహ్మద్, నాయకులు ఆరీఫ్‌భాషా, శోభనాల రమేష్, డాక్టర్ పురుషోత్తంరెడ్డి, రజాక్, సుంకరశివ, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాదరణ లేకనే టీడీపీ, బీజేపీ, జనసేన కలయిక**

**కలకడ :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ లేకనే బీజేపీ, జనసేన నాయకులతో కలిసి ఎన్నికల్లో పోటీకి దిగుతున్నారని రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహమ్మద్‌ఖాన్ అన్నారు. శనివారం మండలంలోని కలకడ పంచాయతీ కొత్తపల్లె, కలకడటౌన్‌లోని గుర్రంకొండ రోడ్డు, రాజీవ్‌నగర్‌కాలనీ, తదితర వీధులలో ఇంటింటి కికరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రచార కరపత్రాలతో పాటు టీడీపీకి ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లే అని వివరించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలను ఇంటింటికి అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోమారు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కెఎస్ అఘామొహిద్దీన్, నల్లారి తిమ్మారెడ్డి, కమలాకర్‌రెడ్డి, వెంకట్రమణరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ముబారక్, సద్దాంహుస్సేన్, షావత్‌అల్లీఖాన్, కెఎస్‌మస్తాన్, జిలానీ, మహబూబ్‌బాష, రవికుమార్, సుల్తానీ, కరీముల్లా,సలీం, అక్రం, అక్బర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్సార్‌సీపీని ఆదరించండి**

**కలికిరి:** సంక్షేమ పాలన కోసం మళ్లీ వైఎస్సార్‌సీపీ గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, ఎమ్మెల్యే సోదురుడు చింతల శివానందరెడ్డి కోరారు. మండలంలోని గుండ్లూరు గ్రామ సచివాలయం పరిధిలోని జగిలవాండ్లపల్లి, కొర్నమిట్టపల్లి, కొత్తపల్లి, నాయకునివారిపల్లి, హరిజనవాడ గ్రామాల్లో ఆయన ఇంటింటా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఏలాంటి సిపారస్సులు లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి చేకూరిందన్నారు. ఇటువంటి సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ మురళీనాథరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, జే.రమేష్, సురేష్, రౌనఖ్‌బాషా, జాహీద్, జాహిద్, జే.రమణ, ముభారక్, రామయ్య, బచ్చేసాబ్, నాగరాజ, రామక్రిష్ణ, సుధాకర తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాల ప్రదాతను ఆశీర్వదించండి**

**పీలేరు :** సంక్షేమ పథకాల ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీ.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. శనివారం పీలేరు పట్టణంలోని కడప రోడ్డు, చెన్నారెడ్డి వీధి, డీలక్స్ రోడ్డు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాలు అభివృద్ధి చెందడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. మరింత అభివృద్ధిని ఆకాంక్షిస్తూ జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**పలు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక**

పీలేరు పట్టణం కడప రోడ్డులోని పలువురు స్కూటర్ మెకానిక్ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ కండువాలతో సాదర స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో బావాజాన్, మౌల, హరీష్, ఖాజా, రఫీ, విష్ణు, హరీష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, దండు జగన్‌మోహన్‌రెడ్డి, జీనత్‌షఫీ, మహితా ఆనంద్, హబీబ్, హుమయూన్, గాయం భాస్కర్‌రెడ్డి, చక్రధర్, విక్టరీ వెంకటరమణారెడ్డి, జనార్ధనరెడ్డి, ఉదయ్, గడిబాషా, అనురాధ, కల్యాణి, అమరావతి, సౌందర్య, మాధవి, అరుణ, లక్ష్మి, షాకీర్, మునీర్ తదిరులు పాల్గొన్నారు.



గుర్రంకొండ : కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న హరీష్‌రెడ్డి



కలికిరి: గుండ్లూరులో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో చింతల శివానందరెడ్డి



పీలేరు: ఇంటింటి ప్రచారంలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

# ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి




స్వీప్ యాక్టివిటీస్‌లో భాగంగా ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ ప్రమీల

**మదనపల్లె :** ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో విలువైనది... ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఏఈఆర్వోలు మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, తహసీల్దార్ రమాదేవి కోరారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ యాక్టివిటీస్‌లో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయం, రామిరెడ్డి లేఅవుట్‌లోని వివేకానంద మున్సిపల్ హైస్కూల్‌లో ఓటర్లను చైతన్యపరిచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, మన తలరాతలు మార్చుకునే సాధనమని అన్నారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటును అమ్ముకోవద్దని, నచ్చిన వారికి స్వేచ్ఛగా ఓటు వేయాలన్నారు. వంద శాతం ఓటింగ్ జరిగేలా చూడటం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటేసి.. మంచి పాలకులను ఎంచుకోవాలని సూచించారు. అర్హులంతా ఓటరు జాబితాలో తమ పేర్లు సరిచూసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటువేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేపడుతోందన్నారు. ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపుకార్డుల ద్వారా ఏదో ఒకటి చూపించి ఓటుహక్కు వినియోగించుకోవచ్చన్నారు. ఓటింగ్‌శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ పోలింగ్‌లో పాల్గొనాలని, ముఖ్యంగా యువత ముందుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఆర్వో నాగేశ్వరరావు, ఎంఈఓ ప్రభాకరరెడ్డి, హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యసేవలు అందించాలి



ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న డీపీఎంఓ రియాజ్‌బేగ్

**కలకడ :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు జిల్లా ఆరోగ్యసేవల వైద్యబృందం సభ్యులు డీపీఎంఓ రియాజ్‌బేగ్ ఆదేశించారు. శనివారం మండలంలోని ఎర్రకోటపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి నిల్వ ఉన్న మందులు, ఆసుపత్రిలో అందుతున్న సేవలను పరిశీలించారు. పీహెచ్‌సీ పరిధిలో నమోదైన గర్భిణుల సంఖ్య, ప్రసవాల సంఖ్య రెఫర్ చేసినవారి వివరాలు, తల్లి బిడ్డలను క్షేమంగా ఇంటికి చేర్చి ఉచిత వైద్యసేవలు అందించినవారి వివరాలను పరిశీలించారు. ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తున్న విషయం అందరికీ తెలియజేయాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యవంతంమైన చిక్కీలు, పౌష్టిక ఆహారం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగా గ్రామాలవారి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు డీఎన్‌యంఓ విష్ణు, గణాంకాఅధికారి ఓబుల్‌రెడ్డి, డీపీఓ మునీశ్వర్, డిపిహెచ్‌ఎన్‌ఓ బలరామరాజు, స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి, జవహర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



శెట్టివారిపల్లెలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులు

**గుర్రంకొండ:** మండలంలోని శెట్టివారిపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, వారి కుటుంబాలు భారీగా వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం రాష్ట్ర ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి గ్రామంలో పర్యటించారు. ఈసందర్బంగా గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రామంజులు, లక్ష్మన్న, ఖాదర్‌బాషా, బాలకృష్ణ, అప్పిరెడ్డి, ఖాదర్‌వలీ, అక్కులప్ప, యల్లప్ప ఆచారిలతో పాటు 25 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికి హరీష్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను చూసి పలువురు పార్టీలోకి రావడం శుభపరిణామన్నారు. పార్టీలో అందరు కష్టపడి పనిచేసి రాబోయే ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అహ్వానితులు అప్పల్ల, ప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్, శెట్టివారిచంద్రశేఖర్, కార్తీక్, మనోజ్, కుమార్, రామ్‌ప్రకాష్‌రెడ్డి, గురు, చలపతి, శేఖరలు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

**వాల్మీకిపురం:** అగ్నిప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ అగ్నిమాపక అధికారి మస్తాన్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు సురక్షితంగా తప్పించుకునే మార్గాలు తెలిపి, విధానాలు చేసి చూపించారు. విపత్కర సమయంలో ధైర్యంగా ఉండాలని, సమస్యల నుంచి బయట పడేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఫైర్ సిబ్బంది బాబయ్య, శ్రీనివాసులు, రాజగోపాల్ నాయక్, మురళీ మోహన్ నాయక్, కిరణ్ బాబు, ఇమ్రాన్, బలరాం నాయక్, చైతన్య కుమార్ యాదవ్, రెడ్డిశేఖర్, భాస్కర్, శివశంకర్ పాల్గొన్నారు.

### నేడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన

**మదనపల్లె :** వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం నియోజకవర్గంలో పర్యటించనున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం వైఎస్సార్ సీపీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో... మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన వివరాలను వెల్లడించారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు రామసముద్రం మండలంలోని మినికి గ్రామంలో స్వాగత కార్యక్రమం ఉంటుందన్నారు. 9.30 గంటలకు రామసముద్రం మండల కేంద్రం అంబేద్కర్ సర్కిల్‌లో బహిరంగసభలో పాల్గొంటారన్నారు. 10 గంటలకు మదనపల్లె మండలం పెంచుపాడు పంచాయతీ కట్టుబావి వద్ద స్వాగత కార్యక్రమం, 10.10 గంటలకు పెంచుపాడు, 10.30కు బొమ్మనచెరువు, 11 గంటలకు కొత్తపల్లెకు చేరుకుంటారన్నారు. 11.15 గంటలకు మదనపల్లె మున్సిపాలిటీ సరిహద్దు రాగిమానువద్ద స్వాగత కార్యక్రమం ఉంటుందన్నారు. 11.30 గంటలకు పట్టణంలోని శాస్త్రి వీధి, నెహ్రూబజార్, అప్పారావుతోట, బెంగళూరుబస్టాండ్, టౌన్‌బ్యాంక్‌సర్కిల్, చిత్తూరుబస్టాండ్ మీదుగా మిషన్ కాంపౌండ్‌కు చేరుకుని బహిరంగసభలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు నిమ్మనపల్లె సింగిల్‌విండో కార్యాలయం వద్ద కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారన్నారు. మంత్రి పర్యటనలో నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

### మల్లయ్యకొండపై ప్రత్యేక పూజలు

**తంబళ్లపల్లె:** ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లయ్యకొండపై వెలసిన శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో బీసీసీబీ చైర్‌పర్సన్ రెడ్డెమ్మ కుటుంబ సభ్యులతో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి ఈశ్వరప్ప వారిని స్వాగతించి స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ముదివేడులో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం



ముదివేడులో పెద్దిరెడ్డి కవితమ్మ ప్రచారం

**కురబలకోట:** మండలంలోని ముదివేడులో శనివారం వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ ముదివేడు కస్బా, సాయిబులపల్లెల్లో సర్పంచ్ షహనాజ్ బేగం, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఎం. ఫిరోజ్‌ఖాన్, ఎం. అంజాద్‌ఖాన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఏ ఇంటికెళ్లినా మా ఓటు ఫ్యాన్‌కే వేస్తామమ్మా అంటూ కవితమ్మకు గట్టి హామీ ఇచ్చారు. దీంతో ఆమె కూడా సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు వెంట రాగా ఆమె ఉత్సాహంగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఓట్ల కోసం లేనిపోని హామీలు ఇస్తున్నారన్నారు. అతని మోసాల గురించి చెప్పాలంటే రోజులు చాలవన్నారు. 2014 ఎన్నికల్లో 607కు పైగా హామీలిచ్చి వీటిలో ఆరు హామీలు కూడా సక్రమంగా అమలు కాలేదన్నారు. చంద్రబాబు నోరు తెరిస్తే అబద్ధాలేనన్నారు. కార్యక్రమంలో బైసాని జ్యోతి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి, బి. దస్తగిరి, డీఆర్. ఉమాపతిరెడ్డి, క్రాస్ నారాయణరెడ్డి, కరీముల్లా, భూదేవి,ప్రకాష్ రెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, నాయుడు, నిజాముద్దీన్, ఆర్బీకే శివశంకర్‌రెడ్డి,మదార్ సాబ్, రెడ్డెప్పరెడ్డి,అనీప్, గౌస్‌పీర్, ఈశ్వర్‌రెడ్డి, ముట్ర దాము, భక్షు, అలీ, రెడ్డికుమారి, అరుణమ్మ, స్వాతి, అర్జున్‌రెడ్డి, హసన్‌వల్లీ, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదివేడులో ఏడు కుటుంబాల వారు పెద్దిరెడ్డి కవితమ్మ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

# పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శించే అర్హత కిరణ్‌కు లేదు

**– ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**కేవీపల్లె :** మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని విమర్శించే అర్హత తెలంగాణాలో నివాసం ఉండే మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి లేదని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వగళ్ల, ఎంవీపల్లె వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఎల్లప్పుడు స్థానిక ప్రజలకు అందుబాటులో ప్రజాసేవలో నిమగ్నమయ్యారని తెలిపారు. నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి పథకాలు తీసుకొచ్చిన ఘనత వారికే దక్కుతుందన్నారు. అదే నల్లారి సోదరులిద్దరూ పదేళ్లపాటు మోహం చాటేసి ఎన్నికలు సమయంలో హడావిడి చేయడం ఏంటని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి కుటుంబానికి నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజలు బాగా ఆలోచించి ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ నెల 22న రాష్ట్ర మంత్రి పెద్దిరామచంద్రారెడ్డి నియోజకవర్గ పర్యటనను, 25న పీలేరులో నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కారక్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యూత్ కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, నాయకులు రామకొండారెడ్డి, వెంకటసిద్ధులు, జయరామచంద్రయ్య, రఘునాథరెడ్డి, రత్నాకర్‌రెడ్డి, ఈశ్వరయ్య, ఖాదర్‌వలి, హర్షవర్ధన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మీదేవి, రెడ్డెప్పరెడ్డి, ధర్మారెడ్డి, వినీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిమాండ్ ఖైదీ మృతికి కారకులను సస్పెండ్ చేయాలి

**పీలేరు:** మదనపల్లె సబ్‌జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మొగిలప్ప మృతికి కారణమైన ఎస్ఐ శ్రీనివాసులు, పుంగనూరు ప్రభుత్వాస్పత్రి డాక్టర్, జైల్ సూపరింటెండెంట్ రామకృష్ణయాదవ్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని పీలేరు మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణీకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక మాలమహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెద్దపంజాని మండలం ముత్తుకూరు ఎస్సీకాలనీకి చెందిన మొగిలప్పను పోలీసులు మద్యం విక్రయిస్తున్నాడని అనుమానించి తీవ్రంగా గాయపరిచి అక్రమ కేసులు బనాయించారన్నారు. వికలాంగుడైన మొగిలప్పపై కేసు నమోదు చేసి జైలుకు పంపించడమే కాకుండా అతని భార్య పై కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించడం దారుణమన్నారు. మొగిలప్ప కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, లేనియడల జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున పాల్గొన్నారు.

# పట్టాభి రాములవారి బ్రహ్మోత్సవాలు

**పెద్దతిప్పసముద్రం:** మండలంలోని కందుకూరులో ప్రతి ఏటా నిర్వహించే పట్టాభి రాముల వారి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వరపూజ, శేషవాహనం, పుణ్యాహవాచకం, అభిషేకాలు, హనుమంత వాహనం, అంకురార్పణను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ నెల 21న ధ్వజారోహణం, మోహినీ ఉత్సవం, సూర్యప్రభ వాహనం, 22న సింహ వాహనం, సీతా, రాముల కళ్యాణోత్సవం, చంద్రప్రభ, గరుడ సేవ, 23న బ్రహ్మ రథోత్సవం, 24న పార్వేటోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు కరణం ప్రకాష్‌రావ్ పేర్కొన్నారు.